

# కేటీఆర్‌కు ఎంపీ వద్దిరాజు ఉగాది శుభాకాంక్షలు

**ప్రజానావ, హైదరాబాద్:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు చెప్పారు.

## కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

# ఉగాది వేడుకలు

### నూతన కార్పొరేటర్లకు ఘన సన్మానం



**ప్రజానావ, కరీంనగర్:** నగరంలోని పట్టణ పద్మశాలి సంఘ భవనంలో గురువారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం, నూతనంగా ఎన్నికైన పద్మశాలి కుల బాంధవులైన కార్పొరేటర్లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్, ఖమ్మం ఆర్డీవో నక్క శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కట్ల వేణుమాధవ్, జిల్లా పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడాల సురేందర్ (ఎస్ఐ) హాజరై ప్రసంగించారు. నగరంలోని 66 డివిజన్లలో ఆరుగురు పద్మశాలీలు కార్పొరేటర్లుగా గెలవడం గర్వకారణమని వారు కొనియాడారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం ప్రజాసేవలో ఉంటూ వారి మన్ననలు పొందాలని సూచించారు. భవిష్యత్తులో మరింత మంది పద్మశాలీలు ప్రజాప్రతినిధులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్పొరేటర్లు వాసాల రమేష్ (17వ డివిజన్), చొప్పరి జయశ్రీ (12వ డివిజన్), తేల లక్ష్మి రమేష్ (13వ డివిజన్), వేముల కవిత చంద్రశేఖర్ (18వ డివిజన్), మరియు మాసం గణేష్ (39వ డివిజన్)లను సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మెతుకు సత్యం, జిల్లా పోప సంఘం అధ్యక్షులు పోలు సత్యనారాయణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గుడిమల్ల శ్రీకాంత్, పోప ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మల్లికార్జున్ పాల్గొన్నారు. అలాగే పట్టణ సంఘ ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు తెల్ల చంద్రశేఖర్, వెల్దండి కనకయ్య, ఎలిగేటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పొరండ్ల రమేష్, ఉషకోయిల సుజాత, కార్యదర్శులు బొల్లి రవి, కస్తూరి వాసు, ఆడెపు మునిందర్, మాసం సుధాకర్, బొల్లబత్తిని రవీందర్, వెనుగంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# వెంకటాపూర్‌లో ఉగాది పండుగ

**ప్రజానావ, రామాయంపేట:** మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ సందర్భంగా గ్రామంలోని దేవాలయాలను రంగురంగుల పూలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. వేద పండితులు ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం నిర్వహించి నూతన సంవత్సర ఫలితాలను వివరించారు. రాబోయే కాలంలో వర్షపాతం, పంటల సాగు, గ్రహాల ప్రభావం వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. తమ రాశి ఫలాలను తెలుసుకునేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు కలిసి ఉగాది పచ్చడిని స్వీకరించి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# రంజాన్ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక


- విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**ప్రజానావ, వేములవాడ:** రంజాన్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్, స్థానిక ముస్లిం సోదరులు, మత పెద్దలతో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసం త్యాగం, సహనం, దయ, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పుణే-హైదరాబాద్ ఇక రెండు గంటలే!

- బుల్లెట్ రైలు ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- భారీగా తగ్గనున్న ప్రయాణ దూరం
- ఐటీ, పారిశ్రామిక రంగాలకు ఊతం



**ప్రజానావ, ముంబై:** మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల రైలు ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ తర్వాత, ఇప్పుడు ముంబై--పుణే, పుణే--హైదరాబాద్ అనే రెండు హై-స్పీడ్ రైలు మార్గాలకు ప్రాధాన్యత ఇవ్వబడింది. పార్లమెంట్‌లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ రెండు మార్గాలు ఐటీ, పారిశ్రామిక రంగాలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహాన్ని అందించనున్నాయి. ముఖ్యంగా ముంబై, పుణే నగరాల మధ్య ప్రయాణం మరింత వేగవంతం కానుంది. కొత్త ప్రణాళిక ప్రకారం, ముంబై నుంచి పుణేకు ప్రయాణ సమయం కేవలం 48 నిమిషాలకు తగ్గనుంది. ప్రస్తుతం ఈ దూరం ప్రయాణించడానికి 3 నుంచి 4 గంటలు పడుతోంది. అలాగే, పుణే నుంచి హైదరాబాద్‌కు కేవలం 2 గంటల్లోనే చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రయాణానికి 11 నుంచి 12 గంటలు పడుతోంది. అదే విధంగా, ముంబై సబర్బన్ రైల్వే అభివృద్ధికి రూ. 3వేల కోట్ల సబ్సిడీ కేటాయించడంతో పాటు, 238 కొత్త ఆటోమేటిక్ డోర్ రైళ్ల నిర్మాణం కూడా వేగంగా కొనసాగుతోంది.

### నాగ్‌పూర్ మార్గంపై సందిగ్ధత

మహారాష్ట్ర రాజధాని ముంబైను ఉప రాజధాని నాగ్‌పూర్‌తో కలిపే బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌పై ఇంకా స్పష్టత రాలేదు. ఇటీవల పుణే-ముంబై, పుణే-హైదరాబాద్ మార్గాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో, నాగ్‌పూర్-ముంబై ప్రాజెక్ట్ పరిస్థితిపై విదర్భ ప్రాంత ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక దేశంలోనే తొలి 21 కిలోమీటర్ల పొడవైన సముద్రగర్భ సొరంగం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. అలాగే 17 నదులపై వంతెనల నిర్మాణం పురోగతిలో ఉంది. 7 కిలోమీటర్ల సొరంగాల్లో 5 కిలోమీటర్ల పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే భారతీయ రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని అధికారులు పేర్కొంటున్నారు.

# నాసిక్‌లో నకిలీ జ్యోతిష్కుడి అరెస్టు

- అత్యాచారం, బ్లాక్‌మెయిల్ కేసులతో కలకలం
- 58 అసభ్య వీడియోలు స్వాధీనం
- కేసులో ప్రముఖులు ఉన్నారన్న అనుమానం
- సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసిన ప్రభుత్వం



**ప్రజానావ, ముంబై:** మహారాష్ట్రలో సంచలనం సృష్టించిన అత్యాచారం, బ్లాక్‌మెయిల్ కేసులో కిలీ జ్యోతిష్కుడు అశోక్ ఖరత్ అలియాస్ 'కెప్టెన్ ఖరత్'ను నాసిక్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అనంతరం అతడిని నాసిక్ జిల్లా కోర్టులో హాజరుపరచగా, సమగ్ర దర్యాప్తు కోసం మార్చి 24 వరకు పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. నాసిక్ నగరంలోని గోవిందనగర్ ప్రాంతంలో ఉన్న తన బంగ్లాలో క్రైమ్ బ్రాంచ్ అధికారులు తెల్లవారుజామున దాడి చేసి ఖరత్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతను నిద్రలో ఉండగా పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. 28 ఏళ్ల మహిళ ఫిర్యాదు మేరకు సర్కార్‌వాడ పోలీస్ స్టేషన్‌లో అత్యాచారం, క్షుద్రపూజల నిరోధక చట్టాల కింద కేసు నమోదు చేశారు. అశోక్ ఖరత్ జ్యోతిష్యుడిగా పేరుతెచ్చుకుని, రాజకీయ నాయకులు, అధికారులు, ప్రముఖులను ఆకర్షించేవాడు. భవిష్యవాణి పేరుతో మహిళలను తన కార్యాలయానికి పిలిపించి లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. పోలీసులు నిర్వహించిన దాడుల్లో 58 అసభ్య వీడియోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వీడియోల్లో కొంతమంది ప్రముఖులు, సెలబ్రిటీలు కూడా ఉన్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ వీడియోలో మతపరమైన ఆచారం పేరుతో మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన దృశ్యాలు బయటపడటం కలకలం రేపింది. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక ఖరత్‌పై మరిన్ని ఆరోపణలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఒక 35 ఏళ్ల మహిళకు నిద్రమాత్రలు ఇచ్చి అత్యాచారం చేశాడని ఆరోపణలు ఉన్నాయి. మహిళలను మోసం చేసి అవమానకర చర్యలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడుతోంది.

### మరోసారి వార్తల్లో శ్రీ ఇశాన్యేశ్వర ఆలయం

నాసిక్‌లోని కెనడా కార్నర్ ప్రాంతంలో ఉన్న తన కార్యాలయానికి మహిళలను పిలిపించి, జ్యోతిష్యం పేరుతో మోసం చేసి దారుణాలకు పాల్పడినట్లు సమాచారం. అతని చర్యలు స్థానిక ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ కేసు నేపథ్యంలో సిన్నర్ తాలూకాలోని మీర్‌గావ్‌లో ఉన్న శ్రీ ఇశాన్యేశ్వర ఆలయం కూడా మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఆ ఆలయ ట్రస్టుకు ఖరత్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఆలయం సమీపంలో అతనికి విలాసవంతమైన ఫామ్‌హౌస్ కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇతర నగరాల్లో కూడా అతనికి కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయనే అనుమానాలపై విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనతో ఉన్నత వర్గ కుటుంబాలు, ప్రముఖుల్లో ఆందోళన నెలకొంది. స్వాధీనం చేసుకున్న వీడియోలతో వారికి సంబంధం ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. మహిళా ఐపీఎస్ అధికారి తేజస్విని సత్పూటే ఆధ్వర్యంలో ఈ బృందం పనిచేస్తుంది. నాసిక్ నగరం, నాసిక్ గ్రామీణ ప్రాంతం, అహల్యానగర్ (షిర్డీ)ల్లో నమోదైన మూడు వేర్వేరు కేసులను ఒకేచోట చేర్చి సిట్ దర్యాప్తు చేపడుతోంది. ఇదిలాఉంటే మూడు పోలీస్ స్టేషన్లలో ఖరత్‌పై వేర్వేరు కేసులు నమోదయ్యాయి. నాసిక్‌లోని సర్కార్‌వాడ పోలీస్ స్టేషన్‌లో అత్యాచారం కేసు, వావి పోలీస్ స్టేషన్‌లో బ్లాక్‌మెయిల్ కేసు, షిర్డీ పోలీస్ స్టేషన్‌లో వ్యక్తిగత ఫోటోలు సోషల్ మీడియాలో ప్రచారం చేసిన కేసు నమోదయ్యాయి. ఈ ఘటన మహారాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపగా, దర్యాప్తు మరింత కీలక దశకు చేరుకుంది.

## కాంగ్రెస్ కార్యాలయంలో

# ఉగాది వేడుకలు

### ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు చెప్పిన నేతలు

**ప్రజానావ, సిరిసిల్ల:** పరాభవ నామ సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని, సమాజం శాంతి, సామరస్యాలతో ముందుకు సాగాలని నేతలు ఆకాంక్షించారు. ఉగాది పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులు, కర్షకులు చేతినిండా పనితో ఆర్థికంగా బలోపేతం కావాలని, రైతాంగం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అలాగే నేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాలని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అన్ని వర్గాలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. మెరుగైన పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి దేవుని ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, కౌన్సిలర్లు లింగంపల్లి గంగరాజు, బొద్దుల శ్రీనివాస్, కూరపాటి శ్రీశైలం, ఎస్సీ సెల్ నాయకుడు ఆకునూరి బాలరాజు, సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు, కాంగ్రెస్ యూత్ పట్టణాధ్యక్షుడు పోగుల దేవరాజు రెడ్డి, నాయకులు గడ్డం నరసయ్య, ఆడెపు ప్రభాకర్, గోలి వెంకటరమణ, పిస్క మధు, వెంగల లక్ష్మీనర్సు, యెల్లె లక్ష్మీనారాయణ, మ్యాన ప్రసాద్, నళినికాంత్, చిందం శ్రీనివాస్, సలేంద్రి వేణుగోపాల్, భరత్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# ఉగాది పురస్కారాల్లో వేములవాడ దేవస్థానం ప్రతిభకు గౌరవం

**ప్రధాన అర్చకులు, నాదస్వర కళాకారుడికి అవార్డులు**

**సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రదానం**

**ప్రజానావ, వేములవాడ:** హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ప్రముఖులు పురస్కారాలు అందుకున్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ఈశ్వర్ గారి సురేశ్, నాదస్వర కళాకారుడు ఎన్. శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ డైరెక్టర్ ఎం. హనుమంతరావు ఐఏఎస్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగాది పురస్కారాలను అందుకున్న దేవస్థానం సిబ్బందిని ఆలయ ఈవో ఎల్ రమాదేవి అభినందించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రతిష్ఠ మరింత పెరిగిందని భక్తులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# వేములవాడలో ఉగాది, శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం

**రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**తొమ్మిది రోజుల పాటు రామాయణ పారాయణం, ప్రవచనాలు**



**ప్రజానావ, వేములవాడ:** వేములవాడలో ఉగాది, శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తి పుణ్యావాచనం, ఋత్విక్ వరణంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం లక్ష్మీ గణపతి స్వామికి అభిషేకం నిర్వహించారు. రాజరాజేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి ఉపచార పూజలు నిర్వహించారు. సీతారామచంద్ర స్వామికి పంచోపనిషత్ విధానంలో అభిషేకం, ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే పరివార దేవతలకు అర్చనలు నిర్వహించారు. శ్రీరామనవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు రామాయణ పురాణ పారాయణం, ప్రవచనాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలు తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్నాయి. భీమేశ్వరాలయం సమీపంలోని శంకరమఠంలో ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు రామాయణ ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ప్రవచనాలు కూడా 9రోజుల పాటు భక్తులను ఆధ్యాత్మికంగా అలరించనున్నాయి. రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అర్చకులు, వేద పండితులు ఈ పూజలను నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి అర్చకులకు అవసరమైన సహకారం అందించారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న కొండగట్టు ఈవో అంజనా రెడ్డి

**బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక పూజలు**




**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామివారిని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ నూతన ఈవో ఎస్. అంజనా రెడ్డి గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కొండగట్టు ఆలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం, భీమేశ్వర స్వామివారి సన్నిధికి విచ్చేసి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో రమాదేవి శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఏరువాక సంబరాలు

- నాగలి పట్టి దున్నిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- వ్యవసాయ సంప్రదాయాలకు ప్రతీకగా కార్యక్రమం



**ప్రజానావ, వేములవాడ:** తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాజన్న క్షేత్రం వేములవాడ పట్టణంలో ఏరువాక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 4వ వార్డులో మహాలక్ష్మి రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా నాగలి పట్టి, ఎడ్లను నడిపిస్తూ భూమిని దున్ని సాగు పనులను లాంఛనంగా ప్రారంభించారు. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని పేర్కొంటూ, ప్రకృతి ఆరాధనే ఏరువాక అని కొనియాడారు. ఏరు అంటే నాగలి, వాక అంటే ప్రారంభమని వివరిస్తూ, ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో రాబోయే వర్షాకాలం కోసం భూమిని సిద్ధం చేసే ఈ పవిత్ర కార్యక్రమం మన సంస్కృతిలో ఒక ముఖ్య భాగమని తెలిపారు. రైతులు తమ జీవనాధారమైన పశువులను, నాగలిని పూజించి, భూమాతకు నైవేద్యం సమర్పించి తొలి దుక్కి దున్నడం ఒక సాంప్రదాయ ఆనవాయితీగా కొనసాగుతోందని గుర్తుచేశారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ సామూహికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమని చైర్మన్ అన్నారు. వేములవాడ పుణ్యక్షేత్ర పరిధిలో భక్తి భావంతో పాటు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వ్యవసాయం పట్ల ఉన్న మక్కువను, ఐక్యతను ప్రతిబింబిస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు తోట రాజు, కొక్కుల బాలకృష్ణ, కొండ రాజశేఖర్, తుమ్మ మధు, రామతీర్థపు కృష్ణవేణి హరీశ్, కాంగ్రెస్ నాయకులు బైరి సతీష్ (క్యాషియర్), సింగరోల్ల భూమేశ్, కొండ వెంకటేశం, కొండ రవి, కొండ తిరుపతి, కొండ సంతోష్, కొండ రాజు, అన్నారపు దశరథం, అన్నారపు భూషణం, ఆకుల దేవయ్య, పిల్లి నరసయ్య, కూన బొందయ్య, కూన శేఖర్, కూన శీను, మహాలక్ష్మి రైతు సంఘం ప్రతినిధులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడను తయారుచేసిన ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ పీ. విజయారెడ్డి అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

\- ప్రజానావ, ఖైరతాబాద్



# భీమేశ్వరాలయంలో పంచాంగ శ్రవణం

- విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా పండితులకు సన్మానం
- భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం





**ప్రజానావ, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి దేవాలయంలో పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, ఆలయ ఈవో శ్రీమతి రమాదేవితో కలిసి పండితులు, అర్చకులకు సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు స్వామివారి శేషవస్త్రం కప్పి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉద్యోగులు, వేద పండితులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో పాటు ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ పీ. విజయా రెడ్డి పాల్గొన్నారు.

\- ప్రజానావ, హైదరాబాద్





# అన్నమయ్యపురంలో రసవత్తరంగా దశావదానం

అన్నమయ్య కీర్తనలతో ప్రారంభం..

## పంచాంగ శ్రవణం

### డా. శోభా రాజు ఆధ్వర్యంలో పండితులకు సత్కారం





**ప్రజానావ, శేరిలింగంపల్లి:**
అన్నమాచార్య భావనావాహిని వ్యవస్థాపక అధ్యక్షులు డా. శోభా రాజు ఆధ్వర్యంలో అన్నమయ్యపురంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. శిష్యులు రామ్ 'కొండలలో నెలకొన్న' అన్నమయ్య కీర్తనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పెద్దింటి వెంకట భాస్కర సత్యనారాయణాచార్యులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. అన్ని రాశుల వారి ఫలితాలను విచ్చేసిన వారందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు. దైవచింతన కలిగి ఉంటే అందరికీ అంతా మంచే జరుగుతుందని శోభా రాజు తెలిపారు.

**ఆకట్టుకున్న దశావధానం**

తొలిసారిగా నిర్వహించిన దశావధాన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. సురభి శంకర శర్మ రెండు గంటల పాటు రసవత్తరంగా ఈ కార్యక్రమాన్ని నడిపించారు. వివిధ అంశాలపై పృచ్ఛకులు వేసిన చిక్కటి సమస్యలను ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా వివరించారు. పంచాంగ శ్రవణం చేసిన పండితులను సంస్థ అధ్యక్షులు డా. శోభా రాజు, మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ జ్ఞాపికను ఇచ్చి గౌరవించారు. అన్నమాచార్య సమేత వేంకటేశ్వర స్వామికి మంగళహారతి ఇచ్చి, విచ్చేసిన వారందరికీ సాంప్రదాయ పద్ధతిలో భోజన ప్రసాదాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ముగించారు.





# ఘనంగా గణేష్ ముదిరాజ్ బర్త్‌డే

## నియోజకవర్గ నేతల సమక్షంలో కేక్ కటింగ్.. శాలువాతో సన్మానం

- బీకే ఎన్ క్లేవ్ వద్ద చలివేంద్రం ప్రారంభం.. ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**ప్రజానావ, శేరిలింగంపల్లి:**
మియాపూర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ నేతల సమక్షంలో గణేష్ ముదిరాజ్ కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు శాలువాతో సన్మానించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

**చలివేంద్రం ప్రారంభం**

ఈ సందర్భంగా మక్తా మహబూబ్ పేట్ డివిజన్, బీకే ఎన్ క్లేవ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా పాదచారులు, వాహనదారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. చిన్న చిన్న సేవా కార్యక్రమాలే సమాజంపై పెద్ద ప్రభావాన్ని చూపుతాయని పేర్కొన్నారు. ఇదే క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్, శివారెడ్డి, శ్రీనివాస్, రాజేష్ గౌడ్, మాణిక్ రావు, బాబు, రాము, శ్రీధర్, మల్లేష్, మన్యం, గణేష్ చారి, సీతారామరాజు, వీరు యాదవ్, కృష్ణ, పద్మ, రెడ్డమ్మ, విజయేందర్, నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే విజయరమణారావు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు
- పోలీస్ అధికారులు, కౌన్సిలర్లు, కార్యకర్తలకు పచ్చడి వితరణ



**ప్రజానావ, పెద్దపల్లి:**
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ పఠన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

**ఉగాది పచ్చడి వితరణ**

పంచాంగ శ్రవణం అనంతరం ఎమ్మెల్యే విజయరమణా రావు పోలీస్ అధికారులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు, సర్పంచ్‌లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ఉగాది పచ్చడిని స్వయంగా వితరణ చేశారు.

**పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు, సర్పంచులు, అర్చకులు కొండపాక శ్రీనివాస చార్యులు, శివ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు రవీందర్ యాదవ్ ఉగాది శుభాకాంక్షలు

## తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వక భేటీ

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ ఆకాంక్ష



**ప్రజానావ, శేరిలింగంపల్లి:**
పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని కేటీఆర్‌కు చిర్రా రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. చిర్రా రవీందర్ యాదవ్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలిపి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలగాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

# యువ నేత పుల్లబోయిన దుర్గేష్‌కు కీలక పదవి

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియామకం.. రెడ్డిపల్లి ఆంజనేయులు ఉత్తర్వులు

## పదేళ్ల నిబద్ధతకు దక్కిన గుర్తింపు.. హర్షం వ్యక్తం చేసిన మండల నాయకులు



**ప్రజానావ, కొల్చారం:**
యువజన కాంగ్రెస్ నేత పుల్లబోయిన దుర్గేష్‌కు పార్టీలో కీలక బాధ్యతలు దక్కాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తిస్తూ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో యువతకు పెద్దపీట వేస్తూ, కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి గ్రామానికి చెందిన దుర్గేష్‌ను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రకటించారు. నర్సాపూర్ నియోజకవర్గంలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంలో తన వంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. గత పదేళ్లుగా పార్టీ కోసం తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తన ఎంపికకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, సీనియర్ నేతలు మైనంపల్లి హనుమంతరావు, గాలి అనిల్ కుమార్, ఆవుల రాజిరెడ్డి, చిలుముల సుహాసిని రెడ్డి, చిలుముల శేషాసాయి రెడ్డిలకు దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దుర్గేష్ ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# శేఖల్లలో ఘనంగా ఉగాది సంబరాలు

## శివాలయంలో వేముల సుభాష్ ప్రత్యేక పూజలు

## ఆకట్టుకున్న ఎడ్లబండ్ల పోటీలు.. తరలివచ్చిన గ్రామస్తులు



**ప్రజానావ, గొల్లపల్లి:**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శేఖల్ల గ్రామంలో ఉగాది పండుగ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ గ్రామంలోని మహాదేవుని ఆలయాన్ని సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, రైతులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**ఎడ్లబండ్ల పోటీల సందడి**

వేడుకల్లో భాగంగా గ్రామంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలను వేముల సుభాష్ ప్రారంభించారు. ఎడ్లబండ్లు పరుగు తీస్తుంటే గ్రామస్తులు ఈలలు, కేకలతో ఉత్సాహపరిచారు. గ్రామీణ క్రీడలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. మహాదేవుని ఆశీస్సులతో ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని రైతులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నర్సా గౌడ్, సర్పంచులు పర్శ రమేష్, పంచిత ధర్మరాజు, నక్క రాజవ్వ, రాయిల్ల శ్రీను పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ సర్పంచులు తాండ్ర సత్యనారాయణ రావు, సురేందర్ రావు, ఆలయ చైర్మన్ సుధీర్ సింగ్, గుర్రం తిరుపతి, భీమయ్య, గజ్జెల విజయ్, గాలిపెల్లి వెంకన్న, నంది తిరుపతి, బంక వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.



# రాజగృహలో వైభవంగా ఉగాది వేడుకలు

**సర్వమత సోదరులతో కలిసి పచ్చడి పంపిణీ చేసిన పుట్ట మధూకర్**

**కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలని డిమాండ్.. మంథనికి శుభాకాంక్షలు**



**ప్రజానావ, పెద్దపల్లి:**

పరాభవ నామ నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరికీ విజయాలే వరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. ఉగాది పర్వదినం సందర్భంగా మంథని పట్టణంలోని రాజగృహలో హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులతో కలిసి ఉగాది వేడుకలు జరుపుకున్నారు. పుట్ట మధూకర్, శైలజ దంపతులు షడ్రుచుల ఉగాది పచ్చడిని అందరికీ అందజేశారు. అనంతరం పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరిగా అన్ని కులాలు, మతాల ప్రజలు కలిసిమెలసి జీవిస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని కోరారు. పరాభవ నామ సంవత్సరంలో మంథని నియోజకవర్గం ప్రజలందరికీ మంచే జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని రైతులకు సరిపడా సాగునీరు అంది పంటలు సమృద్ధిగా పండేలా భగవంతుడి సహకారం అందాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకటాపూర్‌లో ఉగాది పండుగ శోభ

**ఉమా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**ఆసక్తిగా పంచాంగ శ్రవణం విన్న గ్రామస్తులు**



**ప్రజానావ, రామాయంపేట:**

మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ సందర్భంగా గ్రామంలోని దేవాలయాలను రంగురంగుల పూలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. వేద పండితులు ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం నిర్వహించి నూతన సంవత్సర ఫలితాలను వివరించారు. రాబోయే కాలంలో వర్షపాతం, పంటల సాగు, గ్రహాల ప్రభావం వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. తమ రాశి ఫలాలను తెలుసుకునేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు కలిసి ఉగాది పచ్చడిని స్వీకరించి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# కొల్చారంలో అంగరంగ వైభవంగా బండ్ల ఊరేగింపు

**గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు.. భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు**

**ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని సర్పంచ్ ఆకాంక్ష**

**ప్రజానావ, కొల్చారం:**

పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని కొల్చారం మండల వ్యాప్తంగా ప్రజలు, రైతులు వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని వరిగుంతం, రాంపూర్, కొల్చారం, రంగంపేట తదితర గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ దేవతలైన దుర్గమ్మ, నల్ల పోచమ్మలకు భక్తిశ్రద్ధలతో బండ్ల ఊరేగింపు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ మాట్లాడుతూ.. గ్రామ దేవతలకు ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మోహన్, నర్సింలు, సాయిరాం, నాగరాజు, సంతోష్, మధు, రవి పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉగాది పచ్చడి స్వీకరించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.







# రంగనాథుని ఆలయంలో ఉగాది ఉత్సవ వైభవం

- వైభవంగా రంగనాథునికి మహాభిషేకం.. పసిడి ఆభరణాలతో అలంకరణ

**ప్రజానావ, శేరిలింగంపల్లి:**

గోపన్‌పల్లి గ్రామంలోని రంగనాథ స్వామి ఆలయంలో ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రంగనాథ స్వామి దేవాలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో వారం రోజులనుండి ఉత్సవ ఏర్పాట్లు ఘనంగా పూర్తి కాగా.. స్వామి వారికి గురువారం ఉదయం మహాభిషేకం నిర్వహించారు. స్థానిక దూబే పరివారానికి చెందిన మహంకాళి మాత ఆలయం నుండి దేవుని ఆభరణాలను ఊరేగింపుగా తెచ్చి స్వామి వారిని అలంకరించారు. తరువాత మహానైవేద్యాన్ని సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం దీపాలంకరణ తరువాత రాత్రి 8.30 గంటలకు స్వామి వారిని పల్లకిలో గుడి చుట్టూ ఊరేగిస్తారు. నాలుగు గంటల ఊరేగింపు తరువాత స్వామివారు వేలాది భక్తుల మధ్య రాత్రంతా కొలువుదీరుతారు. ఉదయం స్వామివారి అవభృత స్నానం, తరువాత పంచాంగ శ్రవణం, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది. వేదపండితులచే నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు రవీంద్ర ప్రసాద్ దూబే, ప్రధాన కార్యదర్శి ఇ.అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు కె.నరసింహ, కార్యదర్శులు జె.జితేందర్, ఎస్.హెచ్.రాజు, సభ్యులు మన్నె రమేష్, మహేందర్ రెడ్డి, కె.రంగస్వామి, ఎస్.హెచ్.రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం

- అభివృద్ధి పథంలో పెద్దపల్లి.. ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు
- మున్సిపల్ ఛైర్మన్ మల్లయ్య



**ప్రజానావ, పెద్దపల్లి:**

పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శాంతినగర్ లోని కోదండ రామాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ ఛైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరై పంచాంగ శ్రవణ పఠనంలో పాల్గొన్నారు. పట్టణ ప్రజలందరికీ ఆయన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

**సీతారాముల కల్యాణానికి ఆహ్వానం**

ఈ నెల 27న శుక్రవారం జరగబోయే సీతారాముల కల్యాణ లగ్న పత్రికను అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి మున్సిపల్ ఛైర్మన్ కు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముదుసు రాంరెడ్డి, సాంబిరెడ్డి, సారధి రెడ్డి, అనిల్ రెడ్డి, దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, ఆమనగంటి శ్రీనివాస్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# సెగ్గెం రాజేశ్‌కు డీసీసీ అధికార ప్రతినిధి పదవి

**మంథని నేతకు జిల్లా కాంగ్రెస్ కమిటీలో ప్రాధాన్యం**

**మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో నియామకం..**

**ప్రజానావ, పెద్దపల్లి:**

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధికార ప్రతినిధిగా మంథని ప్రాంతానికి చెందిన సెగ్గెం రాజేశ్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సారధ్యంలోని డీసీసీ పూర్తిస్థాయి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

**అనుభవానికి దక్కిన గుర్తింపు**



జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపికైన సెగ్గెం రాజేశ్ గతంలో మంథని మాజీ ఎంపీటీసీగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఇటీవల మంథని మున్సిపాలిటీ ఎన్నికల్లో పలు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం ఆయన చేసిన కృషిని అధిష్టానం గుర్తించింది. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినందుకే ఆయనకు ఈ అవకాశం దక్కింది.

**మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు**

ఈ సందర్భంగా సెగ్గెం రాజేశ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. మంత్రి ప్రత్యేక దృష్టితో పెద్దపల్లి జిల్లాలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతోందని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు, శ్రీనుబాబు, డీసీసీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారిని గుర్తించారనడానికి తన నియామకమే నిదర్శనమని రాజేశ్ ఆనందం వ్యక్తం చేశారు.



# రంజాన్ తోఫా పంపిణీ

**ధర్మపురిలో 2050 మందికి దుస్తుల పంపిణీ.. మంత్రి అడ్లూరి వెల్లడి**

**త్వరలోనే బస్ డిపో మంజూరు.. పుష్కరాలకు భారీగా నిధులు**

**ప్రజానావ, గొల్లపల్లి:**

కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని.. దేశంలో అన్ని మతాలను, కులాలను సమానంగా గౌరవించే గొప్ప చరిత్ర ఆ పార్టీకి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు గురువారం ధర్మపురి పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్‌లో తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్న మంత్రి స్వయంగా లబ్ధిదారులకు దుస్తుల కానుకలను అందజేశారు.

**మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ముస్లింలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ తోఫా పంపిణీ నిర్ణయం తీసుకున్నారని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా 2050 మందికి వీటిని అందిస్తున్నట్లు వెల్లడించారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. పేద ముస్లింల ఆర్థికాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**త్వరలోనే బస్ డిపో మంజూరు**

వచ్చే గోదావరి పుష్కరాల కోసం ధర్మపురి పుణ్యక్షేత్రానికి భారీగా నిధులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. అసెంబ్లీ సమావేశాల వేళ ముఖ్యమంత్రితో మాట్లాడి ధర్మపురి బస్ డిపో మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. పుష్కరాల నాటికి డిపో నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమ ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఇందారపు రామన్న, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమల లావణ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పెందుర్తి పాల్గొన్నారు. వీరితో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



